**ఆదివారం** ఉదయం ఇంట్లో చిన్నా పెద్ద అంతా ఉన్నప్పుడే ఈ సంఘటన జరిగింది. ఇంకా కొందరు పిల్లలు నిద్దర పోతున్నారు. సీతారామయ్య తెల్లవారు జామునే కాలకృత్యాలు తీర్చుకున్నా, తన గది విడిచి బయటకు రాలేదు.

ఒకప్పుడు ఇంట్లో అపురూపంగా పెంచిన బొచ్చుకుక్క వీధిలో పడి, గజ్జి పట్టి, పిచ్చి లైవస్తే, ఎలా అసహ్యించుకుంటారో, తరిమేస్తారో... అలానే అప్పుడే గుమ్మంలో నిల్చున్న బంగారమ్మను ఇద్దరు తమ్ముళ్ళు, తమ్ముళ్ళ భార్యలూ తరిమేశారు. బంగారమ్మ వెళ్ళిపోయినా—ఇంట్లో ఇంకా రుసరుసలూ విస విసలూ తగ్గలేదు.

"ఈ వూళ్ళో ఈమాత్రం గౌరవంగా మమ్మల్ని బతక నివ్వేటట్లుగా లేదు" అన్న కామేశ్వరరావుకు తాళం వేస్తున్నట్లు—"నా పిల్లలు తాటకాడల్లా పెరిగి పోతున్నారు. సంబంధాలు రావాలా, వద్దా?" అని అతని భార్య విసవిస లాడింది.

"ఇంకా పరువు మిగిలిపోయినట్లు మాట్లాడుతున్నారు?" అని చిన్న కొడుకు రమణ అనగానే, అతని భార్యామణి—"ఉన్నదేదో పట్టుకుని అడవికి వెళ్ళిపోతే సరి!" అంది.

ఈ నాలుగు గొంతుకల్లో భయం, నిరాశ దొర్లుతుంటే, ముసలి తండ్రి ముడుచుకుని కూర్చోక గది బయటకు వచ్చి—"అయిందేదో అయిపోయింది కదా!" అంటే, పెద్దకోడలు వెటకారంగా—"కన్నారు కూతుర్ని. వీధిలో వదిలేసి ఉసి కొల్పుతున్నారు?" అనగానే సీతారామయ్య మనసులో కోపాన్ని అణచి పెట్టుకోలేక—"మీ అత్తయ్య ఎందుకు చచ్చిపోయిందో తెలుసా?" అడిగాడు.

భయం, గాలివాన భయం, పిడుగు భయం... అన్ని భయాలనుంచి తప్పించుకొని నివసించడానికి కట్టుకున్న నివాసం ఇది. సిమెంటు, కాంక్రీటులతో ఇనుప వూచల జైలులా ఉంది. ఇందులో తను నేరం చెయ్యబట్టే బంధింపబడ్డానుకున్నాడు.

'నేను చేసిన నేరం ఏమిటి?' అని మంచం మీద చారబడ్డాడు. 'బతకడానికే భయపడ్డాను...' ఇలా ఏదేదో అనుకుంటూ మంచం కోడె దగ్గర గ్లాసువేపు చూశాడు. గాజు గ్లాసు. ఈ గాజు గ్లాసు పగిలితే ఆ నీరు నేలమీద జారి ఇంకిపోతుంది. ఈ నీటి గురించి ఆలోచిస్తుంటే ఏటి ఒడ్డున పల్లెలో తను గడిపిన జీవితం గుర్తుకొచ్చింది.

సీతారామయ్య తండ్రి కుటుంబ సాంప్రదాయం నిలపటానికి పేరు వదిలి వెళ్ళాడు గానీ, బతుకుబాట చూపించకుండా పోయాడు. ఏం చేసినా చెయ్యకపోయినా రెండు చేసి పోయాడు. ఆంధ్రం, లవరం అర్థం చేసుకునే చదువు అప్పజెప్పాడు. పదహారేళ్ళ వయస్సు రాగానే కొడుక్కి పెళ్ళాన్ని కుదిర్చి మరీ పోయాడు. హాయిగా బతకడానికి గం ఆస్తిలేక పోతే పాయె... రెక్కాడితే డొక్కాడే వాళ్ళతో చేరలేని కుటుంబ ప్రతిష్ఠ మెడలో బండలా వేలాడుతూంది. కూలికి వెళ్ళలేని పరిస్థితిలో కుంటా కుంటూ సాగిన వ్యవసాయం, అర్ధాకలితో అలమటించే రోజు లెన్నో చూశాయి. పిల్లలు పెరుగుతుంటే బాధ్యతలు క్రుంగ దీసి వూర్లో అందరి దగ్గరగా మంచిగా బతికి, ఆకో పోకో సంపాదించుకుందామని తాపత్రయ పడ్డాడు. కలిగిన వారింట్లో పిల్లలకు ప్రయివేట్లు చెప్పి, అక్షర జ్ఞానం లేని వాళ్ళ కష్టసుఖాలను కంఠంతో కాగితంపై పెట్టి ఎలాగో ఒకలా ప్రాణాలు పోకుండా కాపాడుకుంటుంటే—అడుకుంటూ న్న ... అడుక్కుంటున్నాడన్న అపవాదు లేకుండా గడువు కొస్తుంటే —

## బలివాడ కాంతారావు

"ఏం జబ్బో ... ఎవరికి చెప్పారు?"

"ఆ పోయిందేదో ఎప్పుడో పోరాదా? ఇల్లు కట్టించుకుని శుభమా అని దిగ్గానే పోవాలా?" అంది చిన్నకోడలు వెటకారంగా.

"ఇంత ఇల్లు, ఈ ఐశ్వర్యం నా కూతురు బంగారమ్మ చలవ."

"నిత్యపేరంటాల్ని ఇంట్లో పెట్టుకోలేదనా ఇలా కల్పించి చెప్తున్నారు?" అంది పెద్దకోడలు వెటకారంగా.

సీతారామయ్య అతి ప్రయత్నం మీద ఆవిరిలా వచ్చే మాటలని ఆపుకుంటే, అది కన్నీటి చుక్కలై పోయాయ్.

"ఎంచక్కా బంగారమ్మ అని పేరు పెట్టారు గానీ... ఎన్ని పుట లేసినా నిలిచే పుత్తడి బొమ్మకాదులెండి మీ కూతురు?"

కొడుకు కాదన్నా బలవంతం చేసి, లేమి ఇంటి పిల్ల వస్తే చెప్పినట్లు వింటుందని ఆశపడి చేసిన పెద్దకోడలేనా ఇలా అంటూంది? ఆరోజుల్లో అధికారం సీతారామయ్య చేతిలో ఉండేది. అందుకే అతని అనుకున్నట్లు చెయ్యగలిగేడు. అతని పోషణలో తను, ఈ ఇంటి కోడలయ్యానన్న విశ్వాసం తన ఎదర పడకుండా, తన మాట ఇతనికి వినిపించకుండా కొన్నాళ్ళు ఉంచింది. తను ఇప్పుడు ఈ ఇంట్లో ఏమీ కాడు. అర్జన లేదు. అతని పేర ఆస్తిపాస్తులూ లేవు. కాళ్ళు చేతులుంకైన ఇల్లాలు లేదు. కంట్లో నలుసు పడినప్పుడు కన్నీరు కార్చడం, కాళ్ళకు ముల్లు గుచ్చుకున్నప్పుడు కుంటుతూ నడవటం రివాజు అయిపోయింది. కుళ్ళిపోతున్న పండులా తను ఉంటే తన మాట పట్టింపు చేసుకునే వారెవరు? తను సంతోషంగా ఉండాలని కోరే వారు ఇంట్లో ఎవరున్నారు?


తన గదిలోకి వెళ్ళిపోయాడు. బోటా బోటీగా పట్టిన మంచం. ఒక మేకైనా దూరని గోడలు. ఉన్న కిటికీలకు ఇనుప వూచలు చాలవన్నట్లు, వాటి మీదుగా వైరు మెష్! పొట్టపగిలే ట్యూబులైటు వేసుకోకపోతే కనిపించని గదులు. ఇంటి చుట్టూ ప్రహరీ గోడ గాలిని అడ్డేస్తూంది. వాడుక నీరు సరిగ్గా పోలేని కాలువలో దొర్లిన దోమలూ, వాలిన ఈగలూ రోజస్తమానం ఇంటి మీద దాడి చేస్తుంటాయ్. తెరకట్టినా, దూసుకు పోయే దోమలు. పైన తిరక్కపోతే పడుకోలేం. దొంగ భయం, అగ్నిభయం, నీటి

ఈ తొలి సంతానం బంగారమ్మ బంగారం రూపును రోజుకు రోజు మెరుగులు దిద్దుకుంటూ ఎదిగిన చెట్టు పువ్వులు తొడిగినట్లు చూస్తుండగానే పెరిగిపోయింది. ఆడపిల్ల అపురూపమే కానీ, రిమ్మ తెగులు పట్టుకునే వాళ్ళు వూర్లో హెచ్చు అయిన కొద్దీ ఎలానో ఒకలాగు ఎవరికైనా కట్టబెట్టేద్దామన్న పుబలాటం సీతారామయ్యలో రోజుకు రోజు పెరుగుతుండేది. ఇది అమృతంలా ఉన్నప్పుడే ఒకని చేత బెట్టాలి. హాలాహలమై పోతే ఇక భరించలేం అనుకున్నాడు. బంగారమ్మ మీద ఇంత పిసర బంగారం లేకపోయినా, పాలూ, నాణ్యాలను కొనుక్కున్నట్లు కూతుర్ని కాసుకోవలసి వచ్చింది.

ఈ యాతనలో ఉండగా వూర్లో ట్రంకురోడ్డు వారనున్న కాఫీ హోటల్లో ఒకరోజు ఒక విశేషం జరిగింది. ఉదయం ఒక లారీ ఆగింది. కొత్త లారీ. ఆ లారీ నించి డ్రైవరు, క్లీనరు దిగారు. డ్రైవర్ని ఉంగరాల జుత్తుతో టీకైన ముక్కుతో టీవిగా చూడముచ్చటగా ఉన్న యువకుడు. చూస్తుంటే చూడబుద్ధి పుడుతోంది. సీతారామయ్యకు, ఎవరో మంచి కుటుంబంలోంచి వచ్చిన వాడిలా ఉన్నాడు. ఇలాంటి వాడు కుదిరితే బంగారమ్మకి బాగున్ను అనుకుని అలా చూస్తుంటే తనతో బాటు అదే బెంచి మీద కూర్చున్న సీతారామయ్యకు "తీసుకోండి" అంటూ ఇడ్లీ ప్లేటు అందించాడు. చేతిలో ప్లేటు పట్టుకుని—"ఏ వూరు నాయనా నీది?" అడిగాడు. సీతారామయ్య వూరుపేరే కాదు...కుటుంబ వ్యవహారాలు అడుగుతుంటే—

"ఏం...మీ బంగారమ్మ కిస్తారా?" అని కాఫీ కొట్టునా డడిగాడు.

సీతారామయ్య జవాబు చెప్పలేదు కానీ కళ్ళల్లో ఆ ఆశ కనిపించింది. డ్రైవరు టీ పట్టించి వెళ్ళిపోయాడు. ఆ కుర్రాడ్ని చూసిన దగ్గర నుంచీ సీతారామయ్య మనస్సులోని కోరిక పెరిగి పోతూంది. ఏ జాతి వాడైతేనేం? యోగ్యుడిలా కనిపిస్తున్నాడు. వాడి గుర్రానికి ఇంత దానా వేసుకోలేడా? వారానికి రెండు మూడు సార్లయినా కాఫీ హోటలు దగ్గర ఆ అబ్బాయిని కలుస్తున్నాడు. రాను రాను టిఫిన్‌తో పాటు ఇంటికి తీసుకెళ్ళమని పళ్ళో, కూరగాయలో, పంచదారో ఏదో ఒక మూట అందిస్తున్నాడు. కొన్నాళ్ళకు అన్ని పుచ్చుకునీ, వీధిలో పెట్టి మాటాడటం ఏం బాగుంటుందని ఒకసారి ఇంటికి పిలిచాడు. తొలిసారి


తెల్ల
కలువ
చంద్ర

ఎలాగైనా కూతురు పీడ కంట బడాలని—"కాస్త మంచినీరు తీసుకు రామ్మా" అని సీతారామయ్య పిలిచాడు. సిగ్గు పడుతూ రెండు సార్లు పిలువగా వచ్చింది. ఈ సారి భోజనానికి వచ్చాడు. "మా ఇంటికి ఒకసారి రండి" అంటూ తన ఇంటి పేరు వగైరా అంతా చెపితే సీతారామయ్య శరీరం గగుర్పాటు చెందింది. ఈ ఇంటి పేరు వాళ్ళతో వీళ్ళు వియ్యమంద వచ్చు. గోత్రాలు వేరు. దొరక్క దొరక్క దొరికిన అదృష్టాన్ని వదిలేయ కూడదని సీతారామయ్య ఆ లారీ మీదే పట్నం వెళ్ళాడు. ఇల్లు నచ్చింది. తల్లి ఒక్కర్తె. తండ్రి లేడు. విన్నవీ, చెప్పిందీ అంతా బాగుంది. ఇంటికి వచ్చాక—"నాకు కుర్రాడు నచ్చాడు. చేసేద్దాం" అన్నాడు పెళ్ళాంతో.

"చేసేద్దాం...చేసేద్దాం అంటే ఇదేంటి శ్రాద్ధం అనుకున్నరా, పెళ్ళను కున్నారా?" అంది పెళ్ళాం సీతమ్మ.

"అలాంటి పెడముఖం జవాబు లివ్వక."

"పెళ్ళంటే మాటలా? ఏముందని? ఏం పుచ్చుకుంటాడో అడిగారా?"

"ఈ వూళ్లో చెయ్యను. పెళ్ళి ఖర్చు లేదు. గుడిలో దండలు మార్చు కుంటారు."

"మీ కేం మతి పోయిందా? కూటికి లేకపోయినా కులం, సాంప్రదాయం, ఆచారాలు... అన్నీ మరువ గలమా?"

"అవన్నీ మెడను చుట్టి, నా మెడను వంచేశాయ్. ఇంక మెడ యెత్తాను. ఖర్చు లేని పెళ్ళి" అంటూ పెళ్ళాం యేమన్నా, ఏం చెప్పినా శత్రువు చెప్పిన మాటల్లానే తోచి మొండి పట్టు పట్టాడు.

ఎలాగో ఒక ఈ కుర్రాడిని కట్టబెడితే గానీ పీడ లేదన్నట్లు గుప్తంగా, తొందర తొందరగా గుడిలో పెళ్ళి జరిపించేశాడు. కూతురు అత్త వారింటికి వెళ్ళిపోగానే ఏదో ఒక పెద్ద బరువు నెత్తి నించి దిగిపోయినట్లు అనిపించింది. దరిద్రంతో తడికలు లేని కొంపలా ఉన్న ఈ ఇంట్లో యే రాత్రప్పుడు ఏ కుక్క దూరుతుందో నన్న భయం లేదిప్పుడు. కూతురికి సైగ చేసి ఏ మగాడు చిన్నబుచ్చుతాడన్న బాధా లేదు. ఆడ చెత్త — మగ బంగారం అన్న సామెత గుర్తొచ్చి—"మిగతా ఇద్దరు పిల్లలు కొడుకులు. వీళ్ళ నెలా పైకి తేవటం? ఈ బంగారాలను శృంగారంగా తయారయ్యే నగ చెయ్యాలంటే వూరి బడిలో చదువయ్యాక పట్నంలో కూతురి దగ్గర పెట్టాలన్న ఆశ మనసులో తిరుగుతూంది. తమ్ముళ్ళంటే ఎంత మమకారమో బంగారమ్మకు. ఈ ఏడాదిలో ఒక్కసారి ఇంటికి రాకపోయినా, వీళ్ళ కోసం ఎన్ని బట్టలు పంపించింది? ఎన్ని సార్లు పళ్ళు, బిస్కత్తులు, మిటాయిలు, ఆట వస్తువులు, పుస్తకాలు పంపించింది? అల్లుడిని రమ్మని పిలువడానికి తొలి రోజుల్లో రాని నోరు, ఇప్పుడు నోరు విప్పి పిలిచినా రావటం లేదు. పోనీ కూతురు నైనా పంపించమంటే "నేనా పేస్తున్నానా?" అని అన్నాడు. కూతుర్నే అడుగుదామని సీతారామయ్య ఒకసారి వెళ్ళాడు. ఇది వరకు అతను వెళ్ళిన ఇంటిలో లేరు. వెతగ్గా వెతగ్గా ఇల్లు దొరికింది. కూతురిని రమ్మంటే—"నేను ఇప్పుడు పట్నం బ్రతుక్కి అలవాటు పడి పోయాను" అంది.

పల్లెటూరు అంత నీరసం అయిపోయిందా అని అనుకున్నాడు. బలవంతం చెయ్యలేదు. ఎక్కడో ఒక చోట బతికితే అదే చాలనుకున్నాడు. వస్తూ ఉండగా "అమ్మ చేతి కివ్వం"డని ఒక పాకెట్టు ఇచ్చింది. అందులో ఏముందని కూతురిని అడగలేదు. పట్నానికీ, ఈ పల్లెకూ చాలా దూరం అనిపిస్తోంది. అలాగే కూతురుకూ, తనకూ చాలా దూరం అయినట్టు ఇంతవరకూ ఒక బిడ్డ పాప లేక ఈదురుగాలిలా కనిపించింది. అడుగు దొరకని బావిలా, అఘాతంలా, అడవి లోని మానులా ఎన్నెన్నో ఆకారాలతో ప్రత్యక్షమైంది.

మనసులో ఎన్నెన్నో వూహలు, ఎన్నెన్నో అనుమానాలకు తావిస్తుంటే వాటిని కనీసం భార్యతో అనుకుని సందేహ నివృత్తి చేసుకోవడానికి వెనుకాడాడు. అప్పుడప్పుడూ పెళ్ళాం పేర వచ్చే కవర్లలో ఏముందని అడుగుదామని అనుకుని, అడుగుతే అందులో తను అనుకున్న సందేహాలన్నిటికీ సమాధానాలుంటే



తయారుచేయువారు
టెక్నోకోట్ సర్ఫేక్టెంట్స్
కోడూరు-516101.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!
3651:TG

[illegible]



తనే రాయి విసిరి తన నెత్తి మీద వేసుకున్నట్లవుతుందని వూరుకునే వాడు. వూళ్లో అక్కడా ఇక్కడా ఎవరో అనుకున్నవి తన వరకూ వస్తే—ఎముకలు లేని నాలికలు ఏమైనా పలుకుతాయని తమాయించు కునే వాడు.

'ఎన్నడూ దొరకనమ్మకు ఏ గానీ దొరికితే ఏడు ముళ్ళు వేసిందట' అన్న సామెతకు దీటన్నట్లు సీతమ్మ ఏడు ముళ్ళు వేసి ఎదుగుతున్న కొడుకులతో కట్నం మకాం మార్చేసింది. సీతారామయ్యకు ఇష్టం లేకపోయినా, పిల్లల భవిష్యత్తు చూడాలని వెంట బడ్డాడు. కూతురు అండ దండ లుంటాయని వస్తే కూతురు పెళ్ళని చూడగానే ఉడాయించేసింది.

చిన్న పాక ముందు లేచిన బడ్డీలో చిన్న కిళ్ళీ దుకాణం వ్యాపారం చెయ్యడం వెర్రి వాళ్ళ పని అనుకున్న సీతారామయ్య ఇంతో అంతో తింటున్నాం పూట పూటకి అని పెళ్ళానికి సహాయంగా ఉండేవాడు. కొన్నాళ్ళకు కిరాణా దుకాణం లేచింది. పిల్లలు పెరుగుతూ, అటు చదువుకుంటూ ఇటు చేతులూ కలిపే వారు. ఎనిమిది చేతులు కలవగానే చిన్న ఇల్లొకటి లేచింది. ఇంట్లో దీపాలు వెలిగాయి. చింకిపాతలు పోయి కట్టుకోకలు ఇంట్లో ఆరుతున్నాయి. వలచి వచ్చినట్లు వన్నె చిన్నె లొచ్చాయి. లక్ష్మి వెలుగుతుంటే లక్షణాలు పెరగ జొచ్చాయి. పెనుగులాడి పోట్లాడే పరిస్థితి నించి బయట పడడం చేత నిలవ ఉంటే విశ్వాసం, సాంప్రదాయముంటే గర్వం, దేముడంటే ముడుపు కట్టి, దెయ్యమంటే మంత్రం వెయ్యాలని, సుఖంగా బతకాలని ఒక కొంప! న్యాయంగా ఆర్జించుకోవడానికి ఒక కొడుక్కు వ్యాపారం, రెండో కొడుక్కు ఉద్యోగం! ధర్మార్థ కామ మోక్షాల మూసలో పోసిన జీవితం పరిధి నించి దాటి అర్థం కామం పరిధిలోనే పయనించే పైఅంతస్తుకు ఇంకా పోలేదు కాబట్టి జీవిత పోరాటంలో మళ్ళీ చిక్కుకో లేదు. అందుకే మధ్యతరగతి నీతి నియమాల వలయం లోనే కదులుతున్నారు. ఉపమానంగా చెప్పాలంటే సంసార సాగరాన్ని ఈదుతున్నారు.

సాగరం, నీరు. మనిషి అందులో ఈదే చేప! వూళ్లో ఏటి నీరు. ఇక్కడ కొళాయి నీరు. ఉదయమే స్నానం చేసి ఈ నీటిని పూజ కోసం తెచ్చుకున్న సీతారామయ్యకు ఈ నీటి గురించే ఆలోచనలు వస్తుంటే తనే నీటిలో పంచగాసల్లానికి పారుతున్నట్లు అనిపించింది. ఈ జీవిత చరమ దశలో అలా కొట్టుకుంటు వ్వంత కాలం ఇలా అల్లా కదులుతూనే బతికాననిపించింది. కదిలే అలలు ఒడ్డుకు చేరుకుంటాయి. చచ్చిన ప్రతీ మనిషి ఒడ్డుకు చేరుకునే కెరటమే! కదిలి సన్నాళ్ళు సాధించిందేమిటి? ఇంటితో నిలబడి పరి! ఇంక నీటిలో ఏం యేలుబడి చేస్తాడు? నీళ్ళందరికీ ఏలుబడి చెయ్యాలంటే ఒక సుడిగుండమైనా అవ్వాలి లేదా అందులో చిక్కుకున్న నీటిబుడగైనా కావాలి. ఇవి కావటం కష్టం. గత్యంతరం లేక చేతులు జోడించి "సీతాపతి నీవే గతి" అని గొంతెత్తి పాడుకోటం సులువు. తన నీతులను దేముడికి అప్పగించి కొలుస్తుండడం చేత కూతురు వచ్చినా—

"ఏం కావాలమ్మా" అని తన్నైనా అడగడానికి బయటకు రాలేదు. అందరూ కస్సుబుస్సుమని కేకలు వేసి తగులుతుంటే వద్దనైనా అనలేదు. తన దేవుడు, తన కూతురు దేవుడు ఒక్క దేవుడేనా? ఎవరి దేవుళ్ళు వాళ్ళ మనసులు బట్టి కవి కల్పన చేసినట్లు వేర్వేరు రూపాలతో ఉంటారు. నా మనగడకు తగ్గట్లు మలచుకున్న సర్వాధికారిలా దేవుడిని రూపులతో, చూపులతో, మహిమలతో మలచుకున్నాను అంతే!

ఎందు కీ ఉబలాటం తనకు? ఎందు కిలా ఆవేశపడిపోతున్నాను? ఎందు కీ నిలకడలేని స్థితి? ఆరాటపడుతున్న మనసు సమాధానం కాంక్షిస్తుంది గానీ, సమాధానం పొందలేదు. సమాధానం పొందడానికి ఈ అల్లకల్లోలం శాంతించాలి. ఏనాడైతే కూతుర్ని వదిలించుకున్నాడో, ఆ నాటి నుంచి ప్రజ్వరిల్లిన అల్లకల్లోలం ఈ నాటికీ శాంతించలేదు. ఈ నాటి సంఘటనతో మళ్ళీ కొత్త ఉప్పెన వచ్చి పాత బీభత్సం మీద పడినట్లు అనిపించింది. లేచిపోయాడు. ఎందుకో కాళ్ళూ, చేతుల్లో వణుకు పట్టుకుంది.

మధ్యాహ్నం తిండికి ఎవరూ పిలవలేదు. మిగతావాళ్ళు తింటున్నారు. ఆకలిగా ఉన్నా, తనకు తిండిమీద లేదు. ఇక రెండో కోడలు తనూ ఒక సదాచారినని నిరూపించుకోవద్దా? గొప్పఇంటి పిల్లకదా! గోరం అంత గొంతుక నీతులు ఏకరువు పెట్టుకోడానికి తనకు ఉందని చెప్పుకోవద్దా? మేఘాలు మాయమైనా పిడుగులా పడబోతుంటే మామగారు—

"అసలు అది ఎందుకొచ్చిందో ఎవరైనా అడిగారా?" అన్నాడు.

"తాతగారూ! మీ రెండు కడుగలేదూ?" అంది మనుమరాలు.

"అతను అడిగుంటే—దాని వెంట వెళ్ళి, దాని గుడిసెలోనే ఉండేవాడు" అని చిన్నకొడుకు అనగానే సీతారామయ్య వణుకంతా పోయింది. నిజంగా సుడిగుండమయ్యాడు. స్పష్టమైన గొంతుకతో—

"ఒరే! మీ నీతులూ కాలా!"

"వయం—మమ్మల్ని కాల్చేస్తాం అనలేదు." పెద్దకోడలు అనగానే—

"మీరంతా తింటున్నది దాని డబ్బే ..."

"ఇంకేం? ఈ ఇల్లు రాసిచ్చేయండి దానికి?"

"అది రక్త మాంసాలు అమ్ముకుని ..."

"పరువుకోని ఈ కుటుంబాన్ని నిలబెట్టిం దనండి." రెట్టించింది చిన్న కోడలు.

"ఆ నిజం దాగినన్నాళ్ళు మీ అత్త బతికిందే! ఇప్పు డది బటారు బయలు చేస్తే ..."

"అనండి అనండి. మే మంతా చస్తాం అనండి ..." అని పెడసరంగా చిన్నకోడలు అనగానే —

"ఛీ! ఈ ఇంట్లో కుక్కలా బతికే బదులు— బయటే మర్యాదగా చస్తాను" అంటూ చటుక్కున బయటికి సీతారామయ్య వెళ్ళిపోతుంటే—

"వాడే వస్తాడులే — ఎక్కడకు పోతాడు?" అన్న పెద్ద కొడుకు గొంతుక వినిపించింది.

"ముసలాడు ఎన్నిసార్లు పోలేదు? ఎన్నిసార్లు రాలేదు? నలుగుర్లో పరువు తియ్యొద్దా?" అన్న చిన్న కొడుకు గొంతుక వినిపించింది.

రోడ్డుమీద పడ్డాక కాళ్ళు భూమ్మీద పడినట్లు, బందిఖానా నుంచి ఎన్నాళ్ళకో విముక్తి దొర్లికినట్లనిపించింది. ఇన్నాళ్ళూ ఈ నిజం కడుపులో ఉంచి అజీర్ణంతో కడుపు ఉబ్బించుకొని బాధపడుతున్న వాడు ఈ నాటికి పూర్తిగా కక్కి బాధోపశమనం చేసుకున్నట్లు హాయిగా నడిచాడు.

## 2

ఆ హాయి ఎంతసేపో లేదు. మళ్ళీ మనసు అలవాటుకొద్దీ అనేకమైన ఆలోచనలు చేస్తోంది. శాశ్వత హాయి చస్తే గాని రాదనిపిస్తోంది. చావటం సులువే. బతకడం కష్టం. కష్టం వచ్చినికి దారిలేస్తే కడుపుమంట. ఈ కడుపు

మంట కొందరికి జీవితకాలం వదందు. తనా ఆ కోపకు చెందినవాడే అనుకున్నాడు ఏ దారుట రానుకున్నాడో, ఆ దారిలో పడితే గుండె వడిగా కొట్టుకుంటూంది. ఇన్ని సంవత్సరాలు దూర దూరాన ఏ వార్తనూ పొక్క నివ్వకుండా బ్రతికినది ఈ వూరు వచ్చి ఏదో గౌరవంగా బ్రతికినట్లు బతక్క మళ్ళీ ఇదేం పని? వయస్సులో ఏదో గడ్డి తినేస్తే, వయసు మళ్ళాక అదే వ్యాపారమైపోతే ఎవరు కనికరిస్తారు?. ఏ మారుమూలో ఈ పని చేస్తే బాగున్ను. బాహాటంగా సినిమాహాలు ఎదురుగా.. ఎందరి కళ్ళో పడి, ఎవరి బిడ్డ అనుకుని చీదరించేలా కూతురు సంచరిస్తుంటే, ఈ దారిలో రావని భీష్మించుకున్నవాడు ఇప్పుడెలా నడుస్తున్నాడు? అందరూ వేలెత్తి చూపించి, అసహ్యించుకున్నది ఎంత దగ్గరదైనా తన కొడుకు లెందుకు చేరనిస్తారు? కొడుకుల మనస్సులో "మా అక్క పాడైంది. దేహీ అని వచ్చిందని" అభిమానం ఉన్నా, ఆ పరాయి బిడ్డలకేం కావాలి? వాళ్ళ భవిష్యత్తు, వాళ్ళ పిల్లల పెంపకం, పెంచి ఒక గౌరవమైన కుటుంబంలో వెయ్యటం మీద లగ్నమై ఉంటుంది. అందుకే కోడళ్ళు అంత చిరాకు, భయంతో దూర దూరానికి తగిలేసి వంతగా అలసిపోయి కేకవేశారు?

వాళ్ళ పనులు ఎంత సమర్థించుకున్నా సీతారామయ్య చెవిలో ఆ చివరి మాటలు గింగురుమంటున్నాయ్. 'ఎక్కడకు పోతావా? వాళ్ళు లేకపోతే నాకు జరుగదా? కని పెంచి పెద్ద చేసినందుకు ఇదేనా వాళ్ళిచ్చే మర్యాద? ఇంత నేర్చిన చదువు, బతికిన బతుకు ఇదే విలువలు నేర్పిందా వీళ్ళకి? నేర్చిన విద్యలోని నీతులన్నీ మరచి కన్న తండ్రిని ఒక అలుసులా చూసే వాళ్ళింట్లో మూగ మనిషిలా కాళ్ళు కట్టి పడేసిన వాడిలా పడి ఉండటం దేనికి? ఈ రోడ్డు హాయిగా ఉంది. మంచిగాలి వీస్తోంది. పదుగురు కదుల్తున్నారు. కదిలిన ముఖాల్లో తనంటే ఈర్ష్య, కోపం కనపడలేదు. ఆకాశం కనిపిస్తోంది. అక్కడక్కడా పచ్చని చెట్లున్నాయ్. కాలువలు కంపుకొడుతున్నా, ముక్కుమూసుకుంటే సరి. ఊగయా దోమలున్నా కాళ్ళూ చేతులూ ఆడిస్తూ కదులుతుంటే పోతున్నాయ్."

సినిమాహాలు దగ్గరవుతున్నకొద్దీ శరీరం గుర్పాటు చెందుతోంది. కళ్ళు మూసుకుందా మనుకున్నాడు. మూసుకుంటే ఎలాగ? ఏ బస్సో, సైకిలో గుద్దేస్తేనో? చెవులు చెవుడైపోతే కూతురు విస్మారంగా అన్న మాటలు వినగలిగే వాడు కాదు. ఇన్నాళ్ళకన్నా చెవులు స్పష్టంగా వినబడుతున్నాయ్. చూసినా— పలుకరిస్తుందో, లేదో? అక్కడ గదినుంచి బయటకు రావడానికి జడిసినవాడవు ఇప్పుడు ఇక్కడి కెలా వచ్చావ్? ఎందుకొచ్చావ్? అని ఇన్నాళ్ళూ తనపై రగులుతున్న కోపాన్ని ఒక్కసారి అగ్నిపర్వతంలా పగిలిస్తే ... ఇంక తను సమాధానం చెప్పడానికి మిగలడు!

సినిమాహాలు అవుటు గేటు దగ్గర ఆగాడు. ఆదివారం కదా! పంద్రెండు గంటలాట అప్పుడే మొదలైపోయింది. గేటు ఎదురుగా బడ్డీలమీద కొట్లు తెరిచే ఉన్నాయ్. ఆ బడ్డీల వెనకె రెండు పాకలు. ఒక పాకకు ఇంకో పాక దూర దూరంగా ఉన్నాయ్. పడమటివేపు ఉన్న పాకకు రెండు తడికె లున్నాయ్. ఆ గుమ్మాల్లో తూరుపువేపు గుమ్మంలో బంగారమ్మ కూర్చుని తలదువ్వుకుం టూండగా తొలిసారి చూశాడు. బంగారమ్మ తండ్రిని చూసిందో, చూడలేదో గానీ సీతారామయ్య కూతుర్ని అక్కడ చూసిన దగ్గర్నుంచీ ఆ రోడ్డు మరిచి పోయాడు. ఏదో దొంగతనం చేసిన వాడు అటు వస్తే దొరికిపోతావన్న భయం లాంటిదేదో తనకూ ఆవరించింది. ఆ రెండు పాకల చరిత్ర ఆ వూర్లో ప్రసిద్ధి. పాకలవేపు చూడటమే పాపం అని భావించే వాళ్ళల్లో తనూ ఒకడు. అలాంటిది ఆ పాకలో కాలు పెట్టడమంటే మనసు పీకుతోంది. ధైర్యంచేసి నాలు గడుగులు వేసినా, మళ్ళీ ఎవరు చూస్తున్నారో ఏమో అని సంశయం. ప్రయత్నించి నాలు గడుగులు వేసి ఒక కిళ్ళీ బడ్డీ దగ్గర ఆగాడు. బడ్డీ ముందు నిల్చుంది ఒక భామ. మీద ఆకుపచ్చ పువ్వుల వోణి వేసి పాతికపై బడ్డ వయసును తగ్గించే తాపత్రయం కనిపిస్తోంది. గొంతుక వాటానికే కాదు—అప్పుడు నడుస్తున్న సినిమాలో హిట్ డ్యూయెట్ కూడ కాకగొంతని నిరూపిస్తోంది. వాసనంతో ఘుమఘుమలాడుతూ పాట పాటు పెసరట్టులా ప్రేమను వంచి పెట్టగల చాతుర్యం ఉందని జారినా జార నట్లు కనిపిస్తోంది.

సీతారామయ్య వేపు ఎగాదిగా చూసి "గురూ ! గోతిలో పడ్డాడు" అంది.

ఎవ రా గురు? ఎవరు గోతిలో పడ్డారని తీవ్రంగా సీతారామయ్య అటు వేపు చూస్తే, పకపకమని పచ్చిగా నవ్వింది. వయసున్నైనా చూడకుండా తనను ఇంత పచ్చిగా జమకట్టడంతో సీతారామయ్యకు కోపంవచ్చి, పక్కకు కదిలి వెళ్దామా, వద్దా ? వెళ్తే ఏముంటుందో? ఇక్కడ వయసు విచక్షణ లేనట్లుంది. అలాంటి అవలక్షణంతో తనమీద ఇష్టమంటే, పదుగురూ మట్టుముట్టి—నీకేం పొయ్యేకాలమయ్యా ఈ వయసులో అంటే...ఫలానా కామేశ్వరరావు తండ్రి ఫలానా పాకలో దూరాడంటే ! కల్లు పాకలోనికి దేనికి వెళ్ళినా కల్లు తాగడానికే వెళ్ళారనటం సహజంకదా !

తర్జన భర్జనతో ఆకలి మరిచాడు గానీ, కూతుర్ని కలుసుకోవటం అంటూ జరిగితే అది ఆట ఇంటర్వెల్ ముందే జరగాలి అనుకున్నాడు. ఆలస్యం చేస్తే లాభంలేదు. కొడుకులకే కాదు..కోడళ్ళకు కూడా దాపోహం అనేశాడు. ఇక దీనికంటే పోడానికి మిగిలిన పరువేమిటి? ఏమన్నా వూరుకుంటాను. ఏం చెయ్యమంటే అదే చేస్తాను. అని నాలుగడుగులు వేసి బడ్డీ వెనక్కి వెళ్ళాడు.

వేసి ఉన్న తడిక తలుపును చూసి ఉంచో, లేదో? లేకపోతే అక్క డెందుకు కాలుపెట్టడం? అడుసు తొక్కితే కాలు కడుక్కోవచ్చు. ఈ మట్టిలో కాలు పెడితే మరి కాళ్ళు కడుక్కోలేం అనిపించింది. అలా అను కుంటుంటే కిళ్ళీ కొట్టు ముందుండిన సుందరి వెనుకగా వచ్చి "రా" అన్నట్లు సైగచేసి ముందు నడుస్తోంది. ఎవడికోసం నా వెంట పడదన్నట్లు" వెళ్ళి తడిక తీసి వచ్చి కూర్చుంది.

పోనీ దాన్ని అడిగితే కూతురున్నదీ, లేనిదీ తెలిసిపోతుంది అనుకుని తెగించి కాళ్ళు బలవంతంగా కదిపి ఇంకా గుమ్మం దగ్గరకు వెళ్ళనే లేదు... ఆ కంచుగంట—

"నివ్వు పెళుగూరి మగాడివని పసిగెట్టానులే" అంది.

సీతారామయ్యకు నోట మాట రాలేదు.

"ఈ పుణ్యాన్ని వదిలి ఎలా గెల్లగలవు?"

"పుణ్యం." చప్పున సీతారామయ్య నోటినించి అప్రయత్నంగా పలుకు దొర్లింది. అందులో పాపం అన్న పలుకు ధ్వనించింది.

"నా పేరు పున్నమ్మ. పట్నం వచ్చి పుణ్యంగా మార్చేసినాను."

అలా నిల్చొనే రెప్పవెయ్యక చూశాడు.

"మగాడి రాగాలూ నాకు బాగా తెలుసును. వయసు పెరుగుతుంటే వయసు తక్కువ గుంటమీద మోజు మగాడికి. అందులో బాగా ప్రాక్టీసున్న మనిషి దొరికితే, ఒలమ్మో మోజుతో ఉక్కిరి బిక్కిరైపోయి కోతిలా రక్కేస్తా రనుకో."

కోతివేపు చూసినట్లు సీతారామయ్య వింతగా పుణ్యంవేపు చూశాడు.

"నివ్వెలాగ చూసినా నాబంలేదు. మాకు దేవుడూ, దెయ్యం ఒక్కలాగే కనిపిస్తారు. ఏలంటే, ఇద్దరూ మాయేపు ఒక్కలాగే సూస్తారు."

సీతారామయ్యకు మాటలు రాలేదు.

"సల్లకోసం వచ్చి ముంతెందుకు దాస్తావ్? రా...లోపలికి?"

"నీకోసం రాలేదు—నీ సల్లకోసం రాలేదు" అన్నాడు చివరకు.

"మా కెవరూ సుట్టాలు లేరు. ఈ ఇంటిదగ్గర అడుగుపెట్టినోలంతా యేపారస్థులే. మాకున్న టయము తక్కువ. ఏపారానికి రాకపోతే, ఈ మట్టి మీద యేల పాదం మోపావు?"

"బంగారమ్మ ఉన్నదా?"

"దాని పాత కాతాదారువా?"

"నోరు ముయ్!"


"అంత కోపం యేం బాబో? మాకింకో బాస తెలీదు."

"కుళ్ళి కుళ్ళి చస్తావ్."

పుణ్యం నవ్వి—"ఎనాళ్ళకి మళ్ళా ఆమాటిన్నాను. రా, బాబో...కూర్చో... నివ్వెవరివో నీతిమంతుడిలాగున్నావు. నేకపోతే ఎదుటోలకి కుళ్ళి కుళ్ళి సస్తావని అనలేవు. కూర్చుంటే, కుళ్ళుంటే యెంటో సెప్తాను. కుళ్ళులో ఉన్న గమ్మత్తు సెప్తాను. కుళ్ళిపోతే యేం జరుగుతాదో సెప్తాను. కుళ్ళకపోతే యేం అవుతాడో సెప్తాను. కుళ్ళులో దొర్లని మనిషికి కుళ్ళు మజా యేం తెలుస్తాది? కుళ్ళులో దొర్లిన పందికి ఆ మజా తెలుస్తాది!"

"బంగారమ్మ గురించి ముందు చెప్పు."

"నిన్న పొద్దుటి ఇద్దరి కిద్దరికీ భలే బేరాలు కుదిరినాయ్. రెండూ కక్కుర్తి యెవ్వారాలే గానీ, నాకు దొరికిన కోతిని యెలాగో వదుల్చుకున్నాను గానీ—బంగారం కాస్త దిగజారి ఉన్నది. కదా—ఆ వచ్చిన కక్కుర్తి యెదవ




మొల్లో కత్తి దోపుకు వచ్చాడు. ఆ కత్తితో పొడనేదు గానీ అంత పనీ సేసీనాడు. రాత్రంతా ఏడ్చీ ఏడ్చీ పొద్దున్నే యెక్కడికో యెల్లింది. వస్తాది. రా...కూర్సో..." అంటూ ఆ తడక తెరిచింది. గుమ్మంలో కాలు పెట్టినా, యింకా లోనికి వెళ్ళడానికి సంశయిస్తున్నాడు.

"ఎక్కడి కక్కడ అడ్డాలు పెట్టుకునే మనిషిలా ఉన్నావే. అలా సూస్తావేటి. తలుపు తెరిస్తే లోపలి కెల్లవేటి? నిన్ను సూస్తుంటే నా ముండా మొగుడు గేపకానికి వస్తున్నాడు."

సీతారామయ్య పున్నమ్మ వేపు ముఖం తిప్పాడు. "బంట్రోతుగాడు గానీ, బతక నేర్చినావని యిర్రయిగాగిపోయి పల్లెటూరి దాన్ని కట్టుకుంటే ఆటలు సాగుతాయనుకున్నాడు. ఆడదానిని లొంగదీసుకోవడం సేతకాక—పుస్తె కట్టాను, దాన్ని ఉరితాడులా లాగుతానని—అడ్డుపెట్టాడు. ఇటు సూస్తే తప్పు. అటు సూస్తే తప్పు. అది సేస్తే తప్పు. ఇది సేస్తే తప్పు. ఇలా నడిస్తే తప్పు. అలా నడిస్తే తప్పు. పెళ్ళానికి అన్ని అడ్డుపెట్టే తప్పులెంచి నోడు, తన తప్పును తెలుసుకోడా అని ఆశే—ఏకు మేకైపోయి, ఆడు ఆడి గుమాస్తా బాబు పెళ్ళానికి యిలాగే ఉంచుతాడు నానూ ఉంచుతానని, ఆదేం యేక్సను? మా పల్లెటూరిలో పల్లికిలించిన పతీ మగాడి పక్కన చేరి పోనానా? అన్న, బావ, మామ అని పచ్చినాగ యెగిరి, పచ్చగా మొగుడన్ని యీడిసెంత సేరితే యీడి గీర్వాణం తగ్గండ? ఆడి అడ్డాలు దాటేశాను. ఆ రెండేళ్ళ కాపరంలో ఆడి పాదంతో నొక్కి తొక్కేసినాడు. ఇప్పుడో నాను అలాంటి మగాం వెందరినో నొక్కి తొక్కేస్తున్నాను. ఎదవ గర్వం? ఎర్రి గర్వం! లేని మీసాలు తిమిడి, రాయని సంపంగి మానె వాసన సూసిన మగపురుగులు. ఇప్పుడో—దీపంలా యెలిగే ఆడదాన్ని నాను. ఆ పురుగులన్నీ నా సుట్టూ సేరతన్నాయ్. సచ్చినవి సస్తున్నాయ్—సావనీ!"

సీతారామయ్య మవునంగా వింటూ ఆలోచిస్తున్నాడు. ఎందుకో దీని మొగుడికున్న గర్వం తనలోనూ ఉందనిపిస్తోంది. ఇది ఈనాడు వచ్చినది కాదు—పుట్టుకతోనే వచ్చిన గర్వం. పెరుగుతుంటే తరగలేదు. పెరిగింది. చచ్చే వరకు ఉండేటట్టే ఉంది. ఆ గర్వం కాస్త జయించకుండా, అదిమి పట్టుకుని కూతురు కొంపలో కాలుపెట్టాడు. కుక్కి మంచం, నులక మంచం. ఒక తలగడ బాగా మాసిఉంది. చారల దుప్పటి, నలుపు చారలు అధికంగాఉండడం వల్ల అంత మాసినట్లు కనపడలేదు. గడ్డి కప్పులోంచి సూర్యకిరణం మంచం మీద పడుతోంది. వర్షం వస్తే, సరిగ్గా ఆ కన్నంలోంచే వర్షధార మంచంపై పడుతుంది. తడిక గోడకు చిన్న వెంకటేశ్వరస్వామి విగ్రహం అలివేలు మంగమ్మతో సహా కట్టబడి ఉంది. నిత్యం ఆ విగ్రహానికి పూజ జరుగు తున్నట్లు ఇంకా పూర్తిగ వాడని గడ్డిపువ్వు చెప్తోంది. వంటా పెంటా అన్నీ ఆ గదిలోనే జరుగుతున్నాయని పోల్చుకున్నాడు. చిన్న రొత్తలు దేరిన ట్రంకు పెట్టె ఉంది. అది పెళ్ళినాడు తనిచ్చిన పెట్టె. దానికి తాళం లేదు. తీసి చూద్దామనుకున్నాడు. కానీ పున్నమ్మ చప్పున ఎక్కడ వచ్చి చూస్తుందోనని విప్పలేదు. అలానే చప్పున పున్నమ్మ గుమ్మం దగ్గర నిల్చొని—

"కూర్చో—ఆ మంచంమీద."

ఆ మంచం దేనికి ఉపయోగపడుతుందో తెలుసు. అందుకే తను ఎలా దానిమీద కూర్చుంటాడు?

"బంగారం ఆ మంచంమీదే కుళ్ళిపోతందనా కూర్చోవు?"

"కుళ్ళిపోతోందా?"

"పళ్ళు కుళ్ళిపోతాయి. కూరగాయలు కుళ్ళిపోతాయ్. ఎందుకు కుళ్ళి పోతాయి?"

సీతారామయ్య ఇదివరకు తను ఏరోజూ వినని వేదాంతం ఏదో అనుభవంతో చెప్తున్నట్లుంటే వింటున్నాడు.

"వాడవలసినప్పుడు వాడకపోతే...కుళ్ళిపోతాయి. వలపు, దయ, అభి మానం... తియ్యని పళ్ళకున్న రసంలాంటివి కదా యివి! కూరగాయలకున్న పచ్చదనంకదా! బంగారమ్మ ఒంటినిండా ఇవే. ఎంత మంచి మనిషి? ఎంత దయ? ఎంత పేమ! ఇయన్నీ వాడుకోలేకపోతంది. అందుకే కుళ్ళిపోతంది. బంగారం నిజంగా కుళ్ళిపోతున్నాది. నాలాగ పంతంలో పడనేదు. పౌరుషం తెచ్చుకోనేదు. ఏదో పాపం అంటారు మన పెద్దలు— నమ్మాలి మరి—ఏ జనమలో యేం పాపం సేసిందో యేమిటో? ఒళ్ళు అమ్మేసింది. ఒళ్ళు రాపాడి గడించిన రెండిట్లో మాయ డబ్బు మాయమైపోనాది గానీ, పాడు జబ్బు పాపంలా పెరిగిపోతున్నాది. గతినేక మతినేక పురుగులు తినేస్తుంటే కుళ్ళిపోతోంది."

ఆ మాటల ప్రవాహానికి అడ్డకండా ఇంకా 'వింటున్నాను. చెప్పు' అన్నట్లు సీతారామయ్య చూస్తున్నాడు.

"నీవేపు సూస్తుంటే ఆ చెరువువేపు సూస్తున్నాననిపిస్తుంది" అంటూ పక్కనే ఉన్న చెరువు వేపు చెయ్యి చూపించింది.

"ఆ నీటిలా గున్నావు. నల్లగా ఉండటం ఆ నీటి నీతి. కెరటాలుగా కదలటం నీటి నీతి. ఆ నీటికెన్ని నీతులున్నాయో? నీకూ అన్నీ ఉన్నాయ్. ఈ కుళ్ళిపోతున్న దానింట్లో కాలెట్టేసానేటని గింజుకుంటున్నావా? మాలా టోల్లం కుళ్ళి కుళ్ళి సస్తాం. అందరి కుళ్ళూ అంటిచ్చుకున్నోం. మేం కుళ్ళ కండా ఉంటామా మరి—సెప్పు? ఈ కుళ్ళిన మేం యేం అవుతాం? మీరంతా అంటే—అటు పెసిడెంట్ నించి యిటు పోలీసోల్లు—అటు దేముడినించి యిటు పూజారీదాకా—మేం మన్ను కాకండా ఆపగలరా సెప్పు?"

"అందరూ మన్ను అవవలసిందే?"

"నిజం సెప్పావ్. కుళ్ళినా, కుళ్ళకపోయినా—యీ మనిషి జన్మ యెత్తి నోడు మన్ను అవుతాడుకదా! ఈ యిద్దరిలోనూ యెవరు వేగంగా మన్నులో కలుస్తాడు? కుళ్ళినోడే కదా ముందు?"

"హాఁ."

"కుళ్ళినోంకి బతికుండగా నాయం యివ్వలేని దేముడు సచ్చాక నాయం సేసినాడా? నేదా?"

"ఎలాగ?"

పుణ్యం పాపం వేపు చూసి పకపక నవ్వినట్లు నవ్వింది.

"సదువుకున్నాడిలా ఉన్నావు. వయసుతో పెరిగావు. నేనేం మర్మాలు సెప్తున్నాను? మాయలు సేస్తున్నాను? ఉన్న మాట యిడమరిసి సెప్పినా నీ బుర్ర కెక్కనేదు. ఏ సెరువోడ్డునో కూకోని జపం సెయ్యి..." అంటూ వంగి ఒకసారి సినిమా హాలు వేపు చూస్తూ—

"ఇంటరవల్ టయిమయింది గావాల" అనగానే సీతారామయ్యకు అక్కడ ఉండ బుద్ధి పుట్టలేదు. ఈ ఇల్లు జయిలులా లేదు. రహదారిలా ఉంది. అందరి కళ్ళపడ్డ జాగాలో ఉంది. వచ్చిన దగ్గరనించీ చించుకున్నట్లుంది. దీనికన్నా ఆ జైలులా ఉన్నయిల్లే నయం. ఇక్కడంతా బటారు బయలు. ఇల్లు దగ్గర నించి బతుకులు వరకు బటారు బయలే. ఇంత బాహాటమైన ఇంట్లో బాహాటమైన బతుకుల మధ్య కాస్సేపు నిల్చోడానికి సిగ్గు, బిడియం అంతా చంపుకుని వచ్చాననుకున్నాడు.

"ఇంకా రాలేదు బంగారమ్మ" అన్నాడు.

"వస్తాదిలే. ఎక్కడో సిక్కడి వుంటాది."

"మళ్ళీ వస్తాను" అంటూ గుమ్మంవేపు వచ్చాడు.

"ఎవరొచ్చారని సెప్పమంటావ్?"

సీతారామయ్య ఆ మాట విననట్లే ముందుకొస్తే పున్నమ్మ దారివ్వక,

ఒక దరిద్రగొట్టోడివేపు చూసి -హేళనంగా అన్నట్లు "వేలికి ఒక ఉంగరమైనా లేదు. చేతికి గడియారమైనా లేదు. పోనీ జేబులో డబ్బులైనా ఉన్నాయా?" అని మీదపడి జేబు వెతికేస్తుంటే, సీతారామయ్య ఉక్కిరి బిక్కిరై పోయి గింజుకుంటుంటే పున్నమ్మ కుదేసినట్లు వదిలేసి—


"ఈడ్లు ఎస్. ఎమ్. వరసుడు. ఏగానీ జేబులో యేసుకోకుండా వచ్చినాడు. పో...పో..." అంటూ తగిలేసింది. సీతారామయ్య మాటాడకుండా రోడ్డుమీదకు పరుగెత్తాడు.

•

ఒక బిలం నించి ఇంకో బిలంలో దూరి ఇంకే బిలం కనిపిస్తుంది దూరుదామని పరిగెత్తే యెలికలా సీతారామయ్య యెగిరెగిరి నడుస్తున్నాడు. ఎవరి కంట్లో పడిపోతానన్న భయం, ఎవరు తన పరువుమీద పెట్టు పెట్తారనో ఆ పరుగు? అలా పరుగు నడకంతో బస్సు స్టాండువేపు నడిచాడు. అక్కడెక్కడైనా కూతురుంటుందేమో? కంటి కెదురుగా పెద్ద సినిమా పోస్టరు. ఈ సినిమాయే పున్నమ్మ ఇంటిదగ్గర సినిమా హాల్లో ఆడుతోంది. ఆ పోస్టరులో సుందరి పున్నమ్మలానే ఉంది. పున్నమ్మ ఇంత అందంగా ఉందా? అదేంటో బంగారమ్మ రూపుకోసం వెతుకుతున్నా పున్నమ్మ రూపే కళ్ళకు కనిపిస్తోంది. ఈ 'కలియుగ రావణాసురుడు' సినిమాలో రావణాసురుడికి పది తలలు లేవుగానీ, పది రకాల ఆలోచనలు ఒక్కసారే చెయ్యగల చతురుడు కామోసు? కలియుగ సీతలు, కలియుగ ధర్మరాజులు అని ఇంకా మనం అంటుంటే—ఏ యుగంలోనూ మంచి చెడూ, పాప పుణ్యాలు, అక్క చెల్లెళ్లూ, అన్న దమ్ముల్లో పైకి అభిమానంతో, లోపల అసూయతో చెట్టా పట్టాలేసుకుంటూనే కదిలాయ్ కామోసు? అంచేత మనిషి యుగ యుగాలుగా అలానే ఉన్నాడు. మారలేదు. వాడి నీతులూ మారలేదు. వాడి విలువలు పెరగలేదు. ధర్మార్థ కామమోక్షాలు నాలుగు స్తంభాల్లా ఉండనే ఉన్నాయ్. ఈ స్తంభాలమీద ఎందరు మేడలు కట్టగలుగుతున్నారు? మనిషి ధర్మం పాలించాలని సులువుగా చెప్పేశారు? ఏది ధర్మం, ఏది అధర్మం చెప్పడం అంత సులువా? చెట్టుకొక్క కాయ, పుట్టకో పాములా మనుష్యులు ఉన్నంతకాలం పెద్దలు పెట్టిన ఈ వరవడి ఎప్పుడూ పూర్తిగా పాలించలేము. వరవడి పెట్టిన వాళ్ళెప్పుడూ జీవిత ప్రవాహంలో ఈదలేదు. బ్రతుకు బురదలో దొర్లలేదు. పైన కెగసిన పన్నీరుని జల్లుకుని ఈ వరవళ్ళు పెట్టారు. మేం రాసిన అక్షరాలమీద భావితరాల వారిని దిద్దుతూ నేర్చుకోమన్నారు. భాషలో అక్షరాలు శాశ్వతమైనట్లు ఈ నాలుగు స్తంభాల నీతి శాశ్వతమైపోయింది.

ఇప్పుడు పున్నమ్మ గోడు విన్నాక ఇంతకాలం ఇదే ధర్మం అని నిశ్చితాభిప్రాయం ఏర్పరచుకున్న సీతారామయ్యలో సంచలనం కలిగింది. అసలు పున్నమ్మ తనను తాకి ఈ వయసులోనూ సంచలనం కలిగించింది. ఎప్పుడో వదిలిన యవ్వనం ఏ మూలో శరీరంలో దాక్కున్నట్లు గెంతులేసిందో క్షణం. ఆ క్షణంలో ఆకలంటూ మరచిపోయాడు. పున్నమ్మ ఎందరి బాధలో విన్నదానిలా ఉంది. ఆ బాధలు వినగా వినగా ఆ నవ్వు వచ్చిందేమో? బాధను బాధగా భరించలేనిది! బాధను నవ్వుతో చులకన చేసి వోడించ గలిగినది. అలాంటి పున్నమ్మతో తన బాధలు చెప్పుకుంటే అవి కల్పించి చెప్పిన బాధలుగా తీసుకోవచ్చు. లోకంలో లేని బాధల్ని, కష్టాల్ని కల్లిబొల్లి కన్నీరు చేసిన వాళ్ళే అధికం. అందుకే అసలు కన్నీరు మరుగుపడుతోంది. నిజానికి తన కన్నీరు కల్లి బొల్లి కన్నీరే! నవ్వుతున్నా పున్నమ్మ కళ్ళల్లో కడివెడు కన్నీరు కారుతున్నట్లు అనిపిస్తోంది..

నడుస్తుంటే తనని ఎవరో నడిపిస్తున్నట్లే ఉంది. సైకిలు పరుగెడుతుంటే ఎవరో తొక్కుతున్నారు. బస్సు వెళ్ళిపోతోంది. దాన్ని డ్రైవరు నడుపుతున్నాడు. ఈ ఎండలో, ఆకలితో ఈలా తన్ను ఎవరో నడిపిస్తున్నాడను కున్నాడు. ఎవరో త్రోవ చూపిస్తున్నట్లుంది. "ఆ త్రోవలో వెళితే నీ ధర్మమేదో తెలుసుకుంటావు. మోక్షం సాధిస్తావని చెప్తున్నట్లు" నడిపిస్తున్నాడు. ఇలా కూతుర్ని నడిపించే దాని బతుకు కాల్చేశా ననుకున్నాడు. "నా బరువు దింపేసుకోవాలన్న ఆత్రత. బంగారమ్మ తొందరపడి యే గడ్డి నమిలితే పరువు పోతుందన్న భయం. అంతా స్వలాభంతో చేశాను. చిక్కుల నించి బయటపడాలని




చేశాను." ఉన్న అధికారంతో, డబ్బుతో, పరపతితో మిగతా వారిని నడిపించే వాళ్ళ మనస్తత్వం ఇలాంటిదేనేమో?

"నేను నా కూతుర్ని అలా నడిపించేటప్పుడు విలువలు లేవా? ఆ విలువలు నాకు అర్థం కాలేదా? అప్పుడూ విలువ లున్నాయి. అప్పుడు అర్థమయ్యే ఉన్నాయి. అయితే ఎందుకు ఆచరించలేకపోయాను?"

జవాబు స్పష్టంగా కనిపిస్తున్నా సీతారామయ్యలోని ఆత్మాభిమానం చూడనివ్వకుండా అంతరాయం కలిగించిందేమో? బహుశః విలువలను పాటించడానికి మనిషికి కావలసిన హంగులేవో ఇంకా తెలుసుకోవాలనే ఉబలాటంతోనే వీధిలో పడ్డాడేమో? ఇంతవరకు జీవితం గడిచినా, ఇంకా జీవితాన్ని అర్థం చేసుకునే ప్రయత్నంలోనే ఉన్నాడేమో? వయసు పెరుగుతున్న కొద్దీ సందేహాలు పెరిగి దూదిలా తేలిపోతున్నాడేమో? ఈ పెరుగుతున్న సందేహాల ప్రశ్న లన్నింటికీ ఒక్క జవాబు దొరికినాడే ఈ కలవరం భ్రమ నమసిపోయి ధర్మం అనే పదానికి అర్థం దొరుకుతుందేమో?

ఆ జవాబు ఎవరినోటి నించో వింటానని, ఎవరి వూహవించో తెలుసుకుంటానని ఇదివరకు అనుకున్నాడు. ఇప్పుడు పున్నమ్మను కలుసుకున్నాక—ఎవరి ధర్మం వాళ్ళు కుంటుంది, ఎవరి ధర్మం ఏమిటో వాళ్ళే నిర్ణయించుకోవాలనుకున్నాడు. ఇలా వూహలతో నిర్ణయించుకుంటే కాదు. పందిలా బురదలో దొర్లి, పులిలా పంజా ఉపయోగించో ఏదో ఒక కార్యం సాధిస్తేగానీ ఆ జవాబు దొరకదు. అలా అనుకుంటూంటే కంటికి బస్సు దిగి వచ్చిన వాళ్ళు కొందరు కనిపించారు. ఆడా మగా పిల్లలు — అంతా ఒక కుటుంబంలా ఉన్నారు. అందరూ ఏ దేవుడి దగ్గరకు వెళ్ళి వస్తున్నారో గానీ, తలనీలాలు అర్పించి వస్తున్నారు. ఆ బోడిగుళ్ళ మనుషులు, పాపం అంతా కడిగేసుకు వచ్చినట్లు, హాయిగా నవ్వుకుంటున్నారు. ఏదో కొత్త జన్మ యెత్తినట్లు ఇంక ఈ రోజునించి కొత్త బతుకు బతికి సుఖాన్ని చవిచూస్తామన్న తృప్తి ఆ ముఖాల్లో కనిపిస్తోంది.

తనూ అలా పూర్తిగా గుండు డెక్కిస్తే గానీ ఇంకా నాదీ అన్న మమకారం పోదు. ఇంకా నేను ఎవరికో నడిపిస్తానన్న అహం పోదు గుండు కొట్టించడానికి డబ్బులు లేవు. అలా నడుస్తుంటే రోడ్డు వార చెట్టు కనిపించింది. ఆ చెట్టు కింద ఒక మంగలి కూర్చున్నాడు. చెట్టు నీడలో చిన్న అద్దం—మెరుస్తోంది. పనిపాటా లేని మంగలిలా ఉన్నాడు. ఉదయంగానీ ఈ టయిములో క్షవరాని కెవరొస్తారు? వీడికి పనిలేదు కదా! "నాకు ఈ మీద కమీజా కూడా అనవసరం. ఇది రెండు రేవులే పడింది. ఇది ఇచ్చేస్తాను. గుండు కొట్టు" అంటాను. మంగలి దగ్గరకు వెళ్ళాడు. తనకన్నా చాల చిన్నవాడు. తన కన్నా కోపం హెచ్చుగా ఉండాలి.

అడిగితే ఏమనుకుంటాడో నని తటపటాయిస్తుంటే —

"రండి, బాబూ, రండి" అన్నాడు. తనను బాబూ అంటున్నాడు. 'ఈ దుస్తులతో ఇంకా మర్యాదగా కనిపిస్తున్నాను. గుండు చెక్కించి ఈ కమీజు తీసేస్తే లోపల పక్క ఎముకలు కనిపిస్తాయి. అప్పుడు దేహి అని అడుక్కున్న వాడిలా ఈ పంచెతో కనిపిస్తాను. నన్నెవడూ పోల్చుకోలేడు. అప్పుడు నా కూతురు దగ్గిరకు వెళ్ళినా ఫలానా కామేశ్వరరావు తండ్రి ఇంతపని చేస్తున్నా డనరు. ఈ గుండు కొట్టించడం రెండు విధాలా అవసరం. బంగారం లేకపోయినా, పున్నమ్మ నన్ను పోల్చుకోలేదు."

"నాయనా! నీ పేరు?" అన్నాడు.

"దాలయ్య!"

"నాయనా దాలయ్యా! రమ్మన్నావు కానీ ..."

"తమకు తోచినం తివ్వండి."

"గుండు కొట్టాలి."

"అలాగే. ఒక గంటు పడకుండా చేస్తాను."

"డబ్బులేల్లేవురా! ఈ కమీజు కొత్తదే — ఇచ్చేస్తాను."

"బతికి సెడిన మనిషిలా కనిపిస్తున్నారు. దానిమాటకేం దయసెయ్యండి."

"మర్యాదిస్తున్నావు, నాయనా! మంచి మనిషివి."

"మీలాంటి పెద్దోళ్ళ సేత అంత మంచి మాట అనిపించుకోడం గొప్పకాదండీ."

సీతారామయ్య కమీజు విప్పేశాడు. వీడివేపు చూస్తుంటే ధర్మానికి అర్థం చెప్పగలిగే శ్రమజీవి అనిపిస్తోంది. ఇన్నాళ్ళూ తను కొట్టుకుంటున్న జీవిత గమ్యం తెలియ జెప్పాడేమో?

కత్తి కాస్త పదునుబెడుతుంటే సీతారామయ్య కాస్సేపు ఆకలి మరిచి పోయాడు. ఆలోచనమాత్రం మరవలేదు. తలమీద కత్తి బర్రుమంది. ఎంత హాయిగా ఉంది. అది కత్తిలా లేదు. వింజామరతో వీచినంత హాయిగా ఉంది.

"జుత్తు బాగా పెరిగిపోయిందే" అన్నాడు సీతారామయ్య, మొదట నేల జారిన జుత్తును చూసి. ఇంక జోలపాట పాడినట్లు దాలయ్య చెప్పుకు పోతున్నాడు. వినడాని కెంతో హాయిగా ఉంది.

"బాబో! ఈ లోకంలో జుత్తే కాదండీ—అంతా పెరుగుతాదండీ. పాపం కూడా పెరుగుతాదండీ. పెరగందీ ఏదీ విరగదండి. పెరిగినది తనంతటది ఇరగక పోతే యేడుస్తారుగాని, బాబో — పెరిగిన గెడ్డం గొరిగితేనే ముఖం నీటు! పెరిగిన జుత్తు కత్తిరిస్తేనే ముఖం తేటు. మరి తెలివైనో డెవడంటారు?

"నివ్వు చెప్పు."

"విరిగినంత పెరిగిపోకుండా సూసుకున్నోడే తెలివైనోడండి. ఎలాగా కొసకి ఇరిగి పోవాలికదా— ఇన్నిసార్లు ఇరిగి బోడైపోయే బదులు— ఒక్కసారి విరిగితే బతికి సేసిన పనులకు సెభాష్ అంటారు. పదుగురు కంట తడిపెడ్తారు."

"దాలయ్యా! పెరగడం, విరగడం మనిషి చేతిలో ఉందంటావా?"

"బాబూ! బాగా అడిగేరు. నా సేతిలో యేం ఉంది?"

"కత్తి."

"ఈ మంగలి కత్తి ఒక సాధనం! పనికి వచ్చిన వస్తువు. మంచి పదునతో ఉన్న కత్తి. ఇది నా సేతిలోనే ఉన్నది. ఇంకో మనిషి సేతిలో లేదు. దేముడిసేత లేదు. నా సేతిలో ఉన్నది కత్తి. ఇది యెలా తిప్పితే గంటుపడదో నానే తెలుసుకున్నాను. నీ జుత్తు గొరిగి నీకు మేలు సేస్తున్నానుగదా... మరి నా బుద్ధి అపర బుద్ధి అయిపోయి ... ఇలాగ నీ గెడ్డాం గీస్తూ నీ మెడ కున్న నరాలు కోసేలేనా? దేనికైనా మనిషి సేతే అంతా ఉన్నది. మంచి సెయ్య డానికి మంచి మనసు కావాలి... అంతే!"

"ఆ మంచి మనసెలా వస్తాది?"

"సదువుకున్న బాబువి. పురాణాల్లో యేంవుందో నీలాటోడు మాలాటోళ్ళకి సెప్పాల" అంటూ కత్తి ముడిచి అద్దం చూపించాడు. అద్దంచూసుకుంటూ సీతారామయ్య ఒక్కసారి తేన్చాడు.

"నీ తేమువు సూస్తే ఆకలి తేనుపులా ఉన్నాది, బాబూ!"

తన ఆకలిని పోల్చుకున్న వీడికే పురాణాల్లో రాసిందంతా తెలిసిందనిపించింది సీతారామయ్యకు. దానికి తగ్గట్లు దాలయ్య గబగబ పంచిలోనించి నాలుగు అరటి పళ్ళు తీసి —

"పిల్లం కోసం తీసుకెళదామని కొన్నాను. తినండి, బాబూ, తినండి" అంటూ అందించాడు. మొగమాట పడాలనైనా తోచని ఆకలి. అందుకే మాటాడకుండా గబగబా తినేశాడు. తిన్నాక అద్దం చూసుకుంటే కళ్ళనీల్లో నిరు చిమ్మారాయి. ఈ పళ్ళు తిని ఈ రూపు చూడగానే ఇంకో జన్మ జన్మ యెత్తాననిపించింది. అన్ని ప్రశ్నలకు ఒకే జవాబు దొరికినప్పటి మనశ్శాంతి కొద్ది క్షణాలు కలిగింది. మాటాడకుండా కమీజు దాలయ్య చేతికి అందివ్వబోయాడు.

"నా కొద్దు. తమ చొక్కా తమకే నప్పుతుంది. ఏసుకోండి."

"లేదు. తీసుకో. నాకు అక్కర్లేదు."

"వద్దు, బాబు! మంచి బాబు కింద ఇంత సేవ సేసానన్న తృప్తి వచ్చినాది" అన్నాడు.

ఈ తృప్తి అన్నమాట వినగానే సీతారామయ్యలో ఎనలేని తృప్తి వచ్చి తనకు వచ్చిన ఇదివరకు వల్లించలేని పోతనామాత్యుని పద్యం "సంతుష్టుడీ మూడు జగములు పూజ్యుండు, సంతోషి కెప్పుడు జరుగు సుఖము" అని మనసులో అనుకున్నాడు. ఆ సంతోషి వివరణకు సరిపోతా డీ దాలయ్య. వీ డన్నది నెమరు వేసుకుంటూంటే తనేమి చదువుకోలేదనిపించింది. తను చదివిన చదువు దేనికీ పనికిరాదు. వీడు అనుభవంతో విద్య నేర్చుకున్నాడు. అదే అసలైన విద్య. విలువ లను అనుభవంతో తెలుసుకుని జీవితాన్ని మలుచుకున్నాడు. పెరిగి విరిగి పోకుండా సంపంగి పొదలా సువాసనలతో బతుకుతున్నాడు. ఇలాంటి వాళ్ళ నిలయం ఆ జైలూ కాదూ, ఆ పాకా కాదు. పచ్చని చెట్టు కింద. రాజ దర్బారులో, చక్రవర్తుల కోటల్లోనూ జ్ఞానోదయం ఎప్పుడూ కాదు. ఈ మర్రిచెట్టు బోధి వృక్షంలా అనిపించింది. సీతారామయ్యకు ఈ శ్రమ జీవి కరుణతో తన కన్నీరు తుడిచిన యోగిలా కనిపించాడు. ఈ యోగి సంసార జీవితలో ఈదుతూ, మంచిని పెంచి మనిషంటే విలువ పెంచుతున్నాడు. ఇతని దగ్గిర చేరి ఈ సువాసనను తనూ తెచ్చుకుంటే.

ఇలా కోరికలు కడుపునిండడం వలన కామోసు, పెరిగాయ్. విలువలు మీద విశ్వాసం, మళ్ళీ దేవుని మీద భక్తిలామొలిచింది. ఈ విలువంతో కూతురు జ్ఞప్తికి రాగానే కలుసుకోవాలని లేచాడు. సాగనంప టానికి కామోసు దాలయ్య లేచి నిలుచున్నాడు. కాస్త కష్టపడి లేచాడు.

"ఏమైంది? కాళ్ళు తిమిర్లు పట్టాయా?"

"కాదు, బాబూ! మీ దగ్గిర అబద్ధం ఆడలేను."

"ఏమైంది?"

"సిన్న పొరపాటై పోనాది?" వీడేం పొరపాటు చెయ్యగలడనుకున్నాడు సీతారామయ్య.

"పొరపాటున నీ కత్తే గానీ తగిలిందా?"

దాలయ్య అటూ ఇటూ చూశాడు. ఎవరూ లేరు. అయినా—మెల్లగా, "నా పెళ్ళాం జబ్బు మనిషై పోనాది."

"పాపం!"

"అదంటే ఉప్పూ ఖారం తినలేదు కానీ, నాను తింటున్నాను కదా!"

"తినకపోతే కాదే?"

"ఇంతో అంతో వయసున్నది కాదా!"

"ఏం చేశావ్?"

"రంగు చూసి గోతిలో పడిపోయాను."

"అంటే!" అన్నారు ఆశ్చర్యంగా సీతారామయ్య.

"ఎర్రగా బుర్రగా ఉన్నాదని ఒక రాత్రి దండీలు తీసేశాను."

"దండీలా?"

"పైకి మగ్గిన బంగినపల్లి మామిడిపండులా కనిపించింది. లోపల పురుగులున్నాయని తెలుసుకోలేక ఆరగించేశాను, బాబూ!"

"ఏవ రా పండు? ఏమిటి?"

"ఆ వెంకటేశ్వర సినీమా హాలు దగ్గిర పాకల్లో ఉంది కదా—బంగారమ్మ! ఇప్పుడు ఇంజీషన్లు మందులు, అబ్బా మక్క నొప్పి. ఇంకా యేమంటున్నాడో ఏమిటో సీతారామయ్య అక్కడి నుంచి హటూ హటి వచ్చిన శ్లోకమే పైకి పఠిగెత్తుకుంటూ పోయి, ఈ బలం ఆ వెధవ ఇచ్చిన అరటి పండ్లు తినటం వలన వచ్చిందని తట్టగానే కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్నాడు.

(సశేషం)